www.apteachers.in

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## తెలుగు సమ్మేటివ్ మదింపు పత్రం తయారీకి సూచనలు - గ్రేడింగ్‌విధానం

## (6, 7, 8 తరగతులు)

❖ తెలుగు విషయంలో విద్యాప్రమాణాలు ఆధారంగా, ప్రతి విద్యా ప్రమాణానికి మార్కులు కేటాయించి ప్రశ్న పత్రాన్ని తయారు చేయబడైనది.

❖ ఇందులో మౌఖిక, రాత పరీక్షలకు సంబంధించిన పరీక్షాంశాలుంటాయి. మౌఖిక పరీక్ష 10 మార్కులు నిర్వహించాలి. ఇందులో వినడం-మాట్లాడడం విద్యా ప్రమాణానికి 5 మార్కులకు, ప్రశంసను 5 మార్కులకు నిర్వహించాలి. వీటిని రాత పరీక్షకు ముందుగాని, తరువాతగాని నిర్వహించుకోవచ్చు. ఇందులో ఒకే అంశాన్న అందరికి పరీక్షించకుండా వేరువేరు అంశాలను వినిపించి, దానికి తగిన ప్రశ్నలు ద్వారా పిల్లల సామర్థ్యాన్ని నిర్ధారించాలి.

❖ రాత పరీక్షను 90 మార్కులకు నిర్వహించాలి. ఇందులో ఏఏ విద్యాప్రమాణానికి, ఎన్ని మార్కులు ఉండాలో చూద్దాం.

- చదవడం - రాయడం - 20 మార్కులు.
- స్వీయరచన - 30 మార్కులు.
- సృజనాత్మకత - 20 మార్కులు.
- పదజాలం/భాషను గురించి తెలుసుకుందాం (వ్యాకరణాంశాలు) - 20 మార్కులు ఉండేలా ప్రశ్నపత్రం రూపొందించుకోవాలి.

❖ చదవడం - రాయడం విద్యాప్రమాణంలో 3 విభాగాలు ఉండాలి. మొదటి విభాగానికి 10 మార్కులు. మిగత విభాగాలకు 5 మార్కులు చొప్పున కేటాయించాలి.

❖ స్వీయరచనలో రెండు విభాగాలు ఉండాలి. మొదటి విభాగం వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయడం. ఇందులో 4 ప్రశ్నలు ఇచ్చి రెండింటికి సమాధానాలు రాయించడం. ఒక్కొక్క ప్రశ్నకు 10 మార్కులు చొప్పున మొత్తం 20 మార్కులు.

www.apteachers.in

www.apteachers.in

- రెండవ విభాగంలో మొత్తం 6 ప్రశ్నలు ఇవ్వాలి. 5 ప్రశ్నలకు సమాధానం రాయించాలి. ఒక్కొక్క ప్రశ్నకు 2 మార్కులు చొప్పున మొత్తం 10 మార్కులు.
- సృజనాత్మక విద్యాప్రమాణంలో 3 ప్రశ్నలు ఇవ్వాలి. రెండింటికి సమాధానం రాయించాలి. ఒక్కొక్క ప్రశ్నకు 10 మార్కులు చొప్పున మొత్తం 20 మార్కులు.
- పదజాలం/భాషను గురించి తెలుసుకుందాంలో రెండు విభాగాలుండాలి. ప్రతి విభాగంలో 10 మార్కులు ఉండేలా చూడాలి. ఒకటో విభాగంలో పదజాలాంశాలు ఉండాలి. రెండవ విభాగంలో వ్యాకరణాంశాలు ఉండాలి.

## జవాబు పత్రాలు మూల్యాంకనం - గ్రేడింగ్ విధానం:

గ్రేడింగ్ నిర్ణయించడంలో విద్యార్థిసాధించిన మార్కులను దృష్టిలో ఉంచుకోవాలి. కింది పట్టిక ఆధారంగా మార్కుల శాతాన్ని బట్టి గ్రేడు ఇవ్వాలి.

| శాతం | గ్రేడు |
|---|---|
| 91 - 100 | A+ |
| 71 - 90 | A |
| 51 - 70 | B+ |
| 41 - 50 | B+ |
| 0 - 40 | C |

**ఉదా:** రాము అనే విద్యార్థి విద్యా ప్రమాణాలు వారీగా సాధించిన మార్కులు ఆధారంగా ఆ విద్యార్థి గ్రేడును పరిశీలిద్దాం.

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం మార్కులు | గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పొందిన మార్కులు | 3 | 12 | 24 | 15 | 8 | 3 | 8 | 73 | A |

www.apteachers.in